# ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలి : ఎస్పీ



మెదక్, ( 2025 మార్చ్ 12 వుదయం ప్రతినిధి : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... మెదక్ జిల్లా ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపుతూ అందరు ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా సంతోషంగా హోలీ పండగ జరుపుకోవాలని అని అన్నారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడపి జరిమానాలకు మరియు రోడ్డు ప్రమాదలకు కారకులై జైలు పలు కావద్దు అని అన్నారు. హోలీ పండగ వేళ మన తోటి అడపడుచులపట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని పండగ వెళ అనవసరంగా కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దు అని అన్నారు. గొడవలకు(అల్లర్లకు) పాల్పడితే అస్సలు ఉపేక్షించేది లేదు అని, చర్యలు తీవ్రంగా ఉంటాయి అని అన్నారు. గతం లో పండగ వేళ మద్యం మత్తులో చెరువులు, కుంటాల వద్ద స్నానాలకు వెళ్ళి ప్రమాదలకు గురి అయి ఎన్నో కుటుంబాలకు విషాదన్ని మిగిల్చారని అన్నారు. మద్యం మత్తులో ఎవరు కూడా చెరువులు కుంటాల వద్దకు వెళ్ళి ప్రమాదలకు గురి కావద్దు అని అన్నారు. చిన్న పిల్లలు తమ తల్లి తండ్రుల సమక్షంలోనే స్నానాలుకు వెళ్లాలని అతి ఉత్సహంతో ప్రమాదలకు గురి కవద్దు అని అన్నారు. పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు భాద్యతగా దృష్టి పెట్టలని, మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉంటుందని అని అన్నారు. మన ఆనందం శాశ్వతం కావాలి, కానీ క్షణికానందంకోసం హోలీ పండగ వేళ తప్పులు చేసినా, ప్రమాదాల బారినపడిన, మీ అజాగ్రత్త వల్ల మరొకరు ప్రమాదానికి గురైనా మీ కుటుంబం మొత్తానికి హోలీ పండగ ఓ..చేదుజ్ఞాపకంగా మిగిలిపోతుందని అని అన్నారు. మద్యాహ్నం 12 గంటల వరకు జరుపుకొని తరవాత ఎవరు రోడ్ల పైకి రాకుండా ఎవరి ఇంటి వద్ద వారు సంతోషంగా జర్పుకోవాలని అన్నారు. ఈ హోలీ పండగ మీ జీవితాన్ని రంగులమయం చేయాలని కోరుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలు తమ హక్కులను పోరాటాల ద్వారా సాధించుకోవాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత**
**ఘనంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం**



నాగర్ కర్నూల్ మార్చి 12(వుదయం ప్రతినిధి) మహిళలు తమ హక్కులను పోరాటాల ద్వారా సాధించుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు బుధవారం అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం నాగర్ కర్నూల్ పట్టణంలోని 17వ వార్డు బీసీ కాలనీలో నిర్వహించి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత మాట్లాడుతూ 1981 మార్చి 10 11 12 తేదీలలో చెన్నైలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడిందన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విమోచన నినాదాలుగా పని చేస్తూ వస్తున్నారు. ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోనూ గ్రామాల్లో ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యం గా పెట్టుకుందని. ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం, సమాజంలో ఉన్న అన్ని రకాల అణిచివేతల్ని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని ఆమే అన్నారు దేశానికి కొన్ని దశాబ్దాల కిందటే స్వాతంత్రం వచ్చిన భారత రాజ్యాంగంలో స్త్రీ పురుషులకు అనేక హక్కులను ప్రకటించిన ఇప్పటికీ సమస్యలు వెంటాడుతున్నాయని స్త్రీ పురుషుల మధ్య సమానత్వం లేదని. విద్య వైద్యం ఉపాధి లో ఇంకా స్త్రీల వెనుకబడి ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు .సంస్కృతికంగా కూడా స్త్రీలు ఇంకా వెనకబడి ఉన్నారని. చట్టరీత్యా హక్కులున్నా అవేవీ కూడా స్త్రీలకు అందుబాటులో లేవని వీటికి తోడు అత్యాచారాలు, వరకట్న మరణాలు, కుటుంబంలో హింస బలవంతపు పెళ్లిళ్లు ,బాల్యవివాహాలు ,బహుభార్యత్వం వంటి అనేక సమస్యలు స్త్రీలను వేధిస్తున్నాయన్నారు ఈ పరిస్థితుల్లో స్త్రీలు తమకు తాము సంఘటతం కావాలని అన్నారు ప్రభుత్వాలకు మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళ రిజర్వేషన్లు అమలు చేసి చట్టసభలో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు ఈశ్వరమ్మ మణెమ్మ సుజాత మంజుల సరిత తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కోదాడ పశువుల సంత అభివృద్ధికి పాలకవర్గం కృషి.

**ఇక నుండి గురువారం గొర్రెల సంత నిర్వహణ.**
**ప్రతి గురువారం గొర్రెలు మేకల సంత**
**కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్.**



కోదాడ,మార్చి 12 (వుదయం) మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పశువుల సంతకు పూర్వవైభవం తెస్తామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు.బుధవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించి మాట్లాడారు.మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సూచనతో సంత అభివృద్ధి కోసం మిర్యాలగూడెం,సూర్యాపేట,నేరేడుచర్ల సంతలను పరిశీలించి వచ్చినట్లు పేర్కొన్నారు.అక్కడ సంతలలో జరుగుతున్న తీరును ఇక్కడ అనుసరించాల్సిన కార్యక్రమాలను గురించి చర్చించారు. రైతుల సౌకర్యం కోసం శని,ఆదివారాలతో పాటు ఇక ప్రతి గురువారం గొర్రెల సంత ఉంటుందని రైతులు వ్యాపారస్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు.సంతలో మౌలిక వసతులు తాగునీరు పాటు పలు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా కోదాడ పశువుల సంత మళ్లీ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్ పర్సన్ కోరారు.రైతులు వ్యాపారస్తులు కొనుగోలుదారులు అమ్మకాదారులు సంతలోనే నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బషీర్,సెక్రటరీ రాహుల్,డైరెక్టర్లు. [illegible] ,మణెమ్మ ,అభిరామ్,నర్సిరెడ్డి,సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సక్కపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం...

**15 మంది మహిళ కూలీలకు గాయాలు.**



పరకాల మార్చి 12 (వుదయం ప్రతినిధి): నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామ శివారులో గోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఆటోలో సుమారు 30 మంది కూలీలు ఉన్నారని వీళ్లంతా కమలాపురం మండలం గూడూరు గ్రామానికి చెందిన వారని వీరంతా కూలి పని నిమిత్తం మిర్చి తోటలు ఏరుటకు గాను నడి కూడా మండలం నర్సక్క పల్లి గ్రామానికి వచ్చి కూలి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనం తప్పించబోయి వాహనం అదుపుతప్పి ఈ ప్రమాదం జరిగినట్లు ట్రాలీ ఆటో బోల్తా పడిన ప్రమాదంలో 15 మంది మహిళా కూలీలకు గాయాలు అయ్యాయని,వీరిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారని,ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానికుల సమాచారం.

# జిల్లా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మకు అధనపు కలెక్టర్ చే సత్కారం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 12 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం నమిల అంగన్వాడి టీచర్ గిరెడ్డి పద్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపిక చేయగా బుధవారం అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ చేతుల మీదుగా సత్కారం పొందారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గిరెడ్డి పద్మను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, పిడి నరసింహారావు, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ రమణ, తోటి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ కు రూ.5000 జరిమానా

యాదాద్రి భువనగిరి/ రాజాపేట, మార్చి 12 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమాని లింగం కు రూ.5000 రూపాయల జరిమానా విధించినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. రైతుల సహకారంతో పోలీసులు ట్రాక్టర్ ను పట్టుకోగా జరిమానా వేసినట్లు, మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు చెప్పారు.

# చిట్టి దేవేందర్ రెడ్డికి పితృ వియోగం



కొండపాక మార్చ్ 12 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి తండ్రి చిట్టి రామ్ రెడ్డి బుధవారం రోజు కన్నుమూశారు. అనారోగ్యం పాలైన రాంరెడ్డి నీ గత నాలుగు రోజుల క్రింద హైదరాబాదులోని ఓ ప్రైవేటు దావఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం నాడు తుది శ్వాస విడిచాడు. మరణ వార్తను తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి తో పాటు పలు జిల్లాల డిసీసీబీ చైర్మన్లు, పలు మండల, గ్రామాల నాయకులు రామ్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి దేవేందర్ రెడ్డిని ఓదార్చారు . అనంతరం బంధువులు, గ్రామానికి చెందిన ప్రజలు వందలాదిగా తరలిరాగా సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు ముగించారు కుటుంబికులు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన క్లాస్మేట్స్



కొండపాక మార్చ్ 12 (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని సేలాంపు గ్రామానికి చెందిన చిలుముల రమేష్ అనారోగ్య సమస్యల వల్ల రెండు రోజుల క్రింద మృతి చెందాడు, రమేష్ మరణ వార్తను తెలుసుకున్న 2004/05 పదవ తరగతి బ్యాచ్ క్లాస్మేట్స్ అందరూ కలిసి మృతుని కుటుంబానికి అండగా నిలవడం లో భాగంగా ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. భవిష్యత్తులోనూ అతని భార్య, పిల్లలకు తమ వల్ల అయిన సహాయం అందిస్తూ అండగా నిలుస్తామని తెలిపారు

# గోటి తలంబ్రాలు సిద్ధం చేసిన దమ్మపేట సీతారామ భక్త కమిటీ



మార్చి 12 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో సీతారామ భక్త కమిటీ ఆధ్వర్యంలో భద్రాచల రాముల వారి కళ్యాణానికి గాను ఎనిమిది లక్షల పదకొండు వేల గోటి తలంబ్రాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభించి భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణం జరిగే సమయానికి ఈ తలంబ్రాలను అందజేయడం జరుగుతుందని కమిటీ వారు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గోటి తలంబ్రాలను సిద్ధం చేసి కళ్యాణ మహోత్సవానికి ప్రతి సంవత్సరం అందజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమం సందర్భంగా దమ్మపేట పురవీధుల్లో రామ సంకీర్తన ఆలపిస్తూ మహిళా భక్తులు గ్రామంలో సందడి చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీతారామ భక్త కమిటీ అధ్యక్షురాలు మురహరి గంగ, సత్యవతి, సరస్వతి, అత్తులూరి కుమారి, కందుకూరి విజయ, గ్రామస్తులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# చెంచుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి,

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ మార్చి 12(వుదయం ప్రతినిధి) బుధవారం జిల్లా లోని దోమల పెంట వనమయూరి గెస్ట్ హౌస్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ఆధ్వర్యంలో గవర్నర్ పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను, చెంచు పెంటలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచు ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, వారికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, హౌసింగ్, తాగునీరు, రహదారి సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలను మెరుగుపరచేందుకు వివిధ ప్రణాళికలు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అప్పాపూర్ ,భౌరాపూర్ ,ఈర్లపెంట, సంగిడి గుండాల ,మేడిమల్కల చెంచుపెంటలలో నివసించే ప్రజలకు కావలసిన కనీస నదుపాయాలను కల్పించేందుకు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,... మిషన్ భగీరథ అధికారులు చెంచుపంటలలో చెక్ డ్యామ్లు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, బావులను త్రవ్వించాలని, పాఠశాలలో కనీస సదుపాయాలైన నీటి వసతి కరెంటు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.చెంచుపెంటలలో నీ ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కో అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్, ఐటీడీఏ పీవో, గిరిజన కార్పొరేషన్, డీఆర్‌డీఓ, డిటిడిఓ, రెడ్‌కో శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నాయకత్వానికి నగిషీలు

**విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన**
**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**



నల్గొండ మార్చి 12(వుదయం ప్రతినిధి): విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ పాత్రను చక్కగా పోషించి మెప్పించారు. ప్రిన్సిపాల్ గా కొండ విన్ని, వైస్ ప్రిన్సిపాల్ గా బోగ ఆనంది, జిల్లా పాలనాధికారిగా మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా రుద్రారపు శివసాయి, జడ్పీ చైర్మన్ గా కొండ విశ్వసాయి, జిల్లా విద్యాధికారిగా ఆకుల శ్రీనాధ్, జిల్లా ఉప విద్యాధికారిగా ఆవుల మత్స్యగిరి, మండల విద్యాధికారిగా మెట్టు యశ్వంత్ తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. తమకు చదువు చెప్పిన టీచర్ల ముందే ఉపాధ్యాయ అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులు వారిలోని ప్రతిభ నైపుణ్యాలను, వెలికి తీశారు. రాజకీయ నేతల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాలలో పాఠశాలకు చేరుకున్నారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఆ శాఖ మంత్రిని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మనోవికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్దబాలశిక్ష పుస్తకాలు, నిఘంటువులను బహుమతులుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రే బాధ్యత వహించాలి

**15 నెలలుగా నిర్లక్ష్యం మూలంగానే 35 మంది బలి**
**మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి (పెద్దపల్లి)మార్చి 12(వుదయం ప్రతినిధి) ఇసుక లారీల ద్వారా ప్రమాదాలకు కారకుడైన మంథని ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి పోలీసులు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. రామగిరి మండలంలోని కల్వచర్లలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన దొంతుల శ్రీవాణి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికిన మంత్రి పదిహేను నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 15 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే సుమారు 35 మంది బలయ్యారని అందుకు కారణమైన ప్రభుత్వ బాధ్యునిగా మంత్రి పై 106 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తాము అధికారంలో ఉండగా ప్రమాదాలు జరిగితే గగ్గోలు పెట్టిన మంత్రికి రక్తపు మరకలు అంటవద్దని ఇప్పుడు పోలీసులు ఏకంగా ప్రమాద స్థలాన్ని నీళ్లు పోసి కడిగేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. తాము ప్రమాదం జరిగిన సమయంలో బాధితులకు అండగా నిలిచి రూ.30 లక్షల వరకు నష్టపరిహారం ఇప్పించామని ఇప్పుడు మంత్రిగా ఉన్న వారు మృతుల కుటుంబాల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని మానుకుని రూ. 50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, శేఖర్, నాయకులు ఆసం తిరుపతి, మల్యాల మోహన్, సైండ్ల సత్యం, రేండ్ల అశోక్, స్వామి, రాము, పోశం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్-14 బాలుర ఫుట్ బాల్ పోటీలకు శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థి ఎంపిక.




మహబూబాబాదమార్చ్ 12(వుదయం ప్రతినిధి) ఇటీవల డోర్నకల్ బిషప్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకి దార్ల.సూరజ్ వర్ధన్ ఎంపికైనట్లు శ్రీ చైతన్య టెక్నో స్కూలు ప్రిన్సిపాల్ దానరి మధు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుండి 16 వరకు మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి లో జరగపోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంట్టున్నట్టు, ఆ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఎంపిక కావాలని, అదే విధంగా తల్లిదండ్రులకు, పాఠశాలకి, జిల్లాకి మంచి పేరును తీసుకొని రావాలని కోరారు... ఈ కార్యక్రమంలో డీన్ నరేష్ , ఇంచార్జ్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థి సూరజ్ వర్ధన్ ను పిఈటీ యాకయ్య ను అభినందించారు

